# ప్రజల మాట ప్రగతి బాట

## వైరా నియోజకవర్గం


వైరా టౌన్ : వేదికపై నృత్యం చేస్తున్న మదన్‌లాల్, నాయకులు


కారేపల్లి : మదన్‌లాల్‌లో మండల యువకులు.


కొణిజర్ల : పోలీసుల తనిఖీలు

# ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్

- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు
- బీఆర్ఎస్ కేడర్‌లో నూతనోత్తేజం

వైరాటౌన్, నవంబర్ 21 : సీఎం కేసీఆర్ వైరాలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయింది. నియోజకవర్గంలోని వైరా మున్సిపాలిటీ, కొణిజర్ల, జూలూరుపాడు, కారేపల్లి, ఏన్కూరు మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు స్వచ్ఛందంగా వేలాదిగా తరలివచ్చారు. నిర్ణీత సమయానికే కేసీఆర్ కార్యక్రమానికి హాజరు కాగా మండలాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు ఆటోలు, కార్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలలో భారీగా తరలివచ్చారు. ఎటువంటి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు, అధికారులు ఎక్కడికక్కడే పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపివేసి శ్రేణులను సభాస్థలికి తరలించారు. తొలుత కళాకారులు తమ ఆటపాటలతో శ్రేణులను ఉర్రూతలూగించారు. మంచి పనులు చేసినాడు రామక్క అనే పాటకు ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్, ముఖ్య నాయకులు తమ శ్రేణులతో కలిసి నృత్యం చేశారు. ముందస్తుగానే సభకు ఏర్పాట్లు చేసిన అధికారులు వీఐపీ, వీవీఐపీ, డయాస్ పాస్‌లు మంజూరు చేయగా వీటిని క్షుణ్ణంగా పరిశీలించిన అధికారులు పాస్‌ల వారీగా వేదిక మీదకి అనుమతినిచ్చారు. పలువురు ముఖ్య నాయకులను అనుమతించకపోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ వెంటుండి వారిని వేదిక మీదకి తోడ్కొని వచ్చారు. పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.


వైరా రూరల్ : ప్రజా ఆశీర్వాద సభకు తరలుతున్న బీఆర్ఎస్ శ్రేణులు

## సీఎం సభకు భారీగా తరలిన ప్రజలు

వైరా, మధిర నియోజకవర్గ కేంద్రాల్లో మంగళవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు ఆయా మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివెళ్లారు. బీఆర్ఎస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ద్విచక్ర వాహనాలు, ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. **- నమస్తే నెట్‌వర్క్**






చింతకాని : సీఎం సభకు తరలిన నాయకులు,కార్యకర్తలు,అభిమానులు

# నామా కృషితో వైరా ప్రాజెక్ట్ నీటితో కళ కళ లాడుతోంది..

- కాంగ్రెస్ ఉంటే ఇది సాధ్యమయ్యేదా ?
- వైరా సభలో ఎంపీ నామాపై ప్రశంసల జల్లు కురిపించిన సీఎం కేసీఆర్

వైరాటౌన్, నవంబర్ 21 : వైరా సభా వేదికపై కూడా ఎంపీ నామా నాగేశ్వరరావు రైతు సేవలపై సీఎం కేసీఆర్ ప్రశంసల జల్లు కురిపించి ఆయన వైపు చూస్తూ రైతులకు చేసిన సేవలను వేలాది మంది ప్రజల సాక్షిగా గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ ఏం అన్నారో ఆయన మాటల్లోనే... ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు ఈ మధ్య నన్ను కలిశారు. వైరా ప్రాజెక్టులో నీటి నిల్వలు లేక ప్రాజెక్టు కాల్వల కింద వేసిన పంటలు సాగునీరందక ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదనతో చెప్పారు. వెంటనే నేను అధికారులతో మాట్లాడి ప్రాజెక్టులోకి నీటిని వదలడం జరిగింది. ఇప్పుడు ప్రాజెక్టు నీటితో బ్రహ్మాండంగా ఉంది. పంటలకు సాగునీటి సమస్య కూడా తీరిపోయిందని, నామా సేవలను వేదికపై ప్రజలకు వివరించడం గమనార్హం. అదే కాంగ్రెస్ ఉంటే ఇది సాధ్యమా అని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ఆరేళ్ల నెలల్లో పూర్తి అవుతుంది. ఇంకా 30% పనులే మిగిలాయి. ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సంపూర్ణంగా సస్యశ్యామలం అవుతుంది. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి. కారు గుర్తుపై ఓటు వేసి మదన్‌లాల్‌ను గెలిపించాలని కేసీఆర్ ప్రజలను కోరారు.


మాట్లాడుతున్న సీఎం కేసీఆర్

# కాంగ్రెసోళ్లు జేబుదొంగల్లాంటోళ్లు

- బీఆర్ఎస్ నాయకుడు మానవతారాయ్

వైరాటౌన్, నవంబర్ 21 : కాంగ్రెస్ వాళ్లు జాతరలో జేబు దొంగలాంటి వాళ్లని బీఆర్ఎస్ నాయకుడు మానవతారాయ్ అన్నారు. వైరాలో మంగళవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ 23 ఏళ్లపాటు నేను కాంగ్రెస్ పార్టీలో ఎనలేని సేవలందిస్తే రేణుకాచౌదరి నా టిక్కెట్‌ను రూ.3 కోట్లకు అమ్ముకున్నదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి పనిచేసే వాళ్లు వద్దని, డబ్బులిచ్చే వాళ్లే కావాలని ఆరోపించారు. కళాకారులంతా సీఎం కేసీఆర్‌తో అలుపెరగని పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, ప్రజలను దోచుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ వారు ఆరు గ్యారెంటీల పేరుతో గ్రామాల్లో సంక్రాంతి గంగిరెద్దుల్లా సంచరిస్తున్నారని యెద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానాన్ని కల్పించే సీఎం కావాలా, జేబు చూసి కన్నం వేసే కాంగ్రెస్ కావాలా అని ఓటర్లు ఆలోచించుకోవాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మనందరం పనిచేస్తేనే రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.


సభలో మాట్లాడుతున్న మానవతారాయ్

## హిజ్రా అనుమానాస్పద మృతి

మధిర, నవంబర్21: మధిర మున్సిపాలిటీ పరిధి శివాలయంరోడ్డులో ఓ హిజ్రా అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన ప్రకారం ముసలిమడుగు గ్రామానికి చెందిన చిన్న వెంకట్ (32) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. మృతదేహంపై కత్తిపోట్లు ఉండడంతో హత్యకు గురైనట్లు అనుమానిస్తున్నారు. వెంకట్ కొంతకాలంగా మధిరలో నివసిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్సాహం

కొణిజర్ల, నవంబర్ 21: వైరాలో నిర్వహించిన ప్రజాశీర్వాద సభ విజయవంతం కావడంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నది. నిర్ణీత సమయానికి కేసీఆర్ సమావేశానికి హాజరుకావడం, సభ ముగించుకొని హెలికాప్టర్‌లో తిరుగు పయనమైన కేసీఆర్‌కు అక్కడకు హాజరైన బీఆర్ఎస్ ముఖ్యనాయకులు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం కేసీఆర్ సభ ముగియడంతో పాటు, క్షేత్రస్థాయిలో ప్రచారపర్వం రాజకీయ ఎత్తులు, తదితర అంశాలపై ఒకరికొకరు సూచనలు చేశారు. వీరిలో ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే రాములునాయక్, బీఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్, మండల నాయకులు పాల్గొన్నారు.


కేసీఆర్‌కు వీడ్కోలు పలికి చర్చించుకుంటున్న ఎంపీలు, నాయకులు

## బీఆర్ఎస్ లో చేరికలు

వైరారూరల్, నవంబర్ 21 : వైరా మండలం కెజి సిరిపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎంపీటీసీ మట్టూరి కృష్ణారావు ముఖ్యమంత్రి ప్రజా ఆశీర్వాద సభలో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా కృష్ణారావుకు మదన్‌లాల్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, మేదరమెట్ల శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ముదిగొండ, నవంబర్ 21: మండల పరిధిలోని గోకినేపల్లి గ్రామంలో వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో 50 కుటుంబాల వారు మంగళవారం చేరారు. గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు మీగడ శ్రీనివాస్ యాదవ్ వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు ఉసికల నాగరాజు, గుగులోత్ రవి, లావూరి సురేశ్, రాంమూర్తి, వెంకటనారాయణ, పయ్యావుల వెంటేశ్వర్లు, శరత్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.




వైరా రూరల్ : గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మదన్‌లాల్, ముదిగొండ : పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న శ్రీనివాస్